# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 176 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 04 - జూలై- 2025


## ఈఈలుగా పదోన్నతులు కల్పించండి



# కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ




- ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి
- సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఆగ్రహం
- కర్ణాటక సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టారు
- దిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ సైతం స్పందించారు
- కరోనా కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడాయని వ్యాక్సిన్లను ప్రశంసించారు

ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ఇప్పటికే ఐసీఎంఆర్, ఎయిమ్స్ లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు స్పష్టతను ఇచ్చాయి. తాజాగా దిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ సైతం స్పందించారు. కర్ణాటక సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టారు. కరోనా కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడాయని వ్యాక్సిన్లను ప్రశంసించారు. "కొవిడ్ టీకాలు చాలా ప్రభావవంతంగా పనిచేశాయి. అనేకమంది ప్రాణాలను కాపాడడంలో కీలకపాత్ర పోషించాయి. కరోనా కాలంలో ప్రాణాలను కాపాడుకునేందుకు వ్యాక్సిన్లతో మాత్రమే సాధ్యం. అందుకే భారీ స్థాయిలో ప్రజలు వ్యాక్సిన్లు వేసుకున్నారు. ఫలితంగా అనేక మంది మరణం నుంచి తప్పించుకున్నారు. ఇటీవలె ఆకస్మిక గుండెపోటు మరణాలకు వ్యాక్సిన్ ప్రభావం ఉందా? - మిగతా 2 లో

# "అమర్‌నాథ్" యాత్ర షురూ!



- అమర్‌నాథ్ 3,880 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న మంచు శివలింగానికి తొలి పూజ
- అమర్‌నాథ్ క్షేత్రంలో ఉన్న మంచు శివలింగానికి తొలి పూజలు
- తొలి బ్యాట్ యాత్రికులల్లో భాగంగా 5,892 మంది బుధవారం ఉదయం జమ్ము నుంచి బయలుదేరారు
- మొదటి బ్యాచ్ యాత్రికులు భక్తి పాటలతో మంచు లింగానికి తొలి పూజలు
- మంచు నుంచి శివలింగం ఏర్పడినందున దీనిని బాబా బర్ఫానీ అని పిలుస్తారు

దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ క్షేత్రంలోని మంచు శివలింగం తొలి హారతి అందుకుంది. మొదటి బ్యాచ్ యాత్రికులు భక్తి పాటలతో మంచు లింగానికి తొలి పూజలు నిర్వహించారు. అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు ఇందుకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది.తొలి బ్యాట్ యాత్రికులల్లో భాగంగా 5,892 మంది బుధవారం ఉదయం జమ్ము నుంచి బయలుదేరారు. భగవతినగర్‌లోని యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుంచి జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు. వారందరూ మంచు శివలింగాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అమర్‌నాథ్ గుహ యాత్రికుల - మిగతా 2 లో

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

నిన్న జైలు నుంచి విడుదలైన గన్నవరం
మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ
ఈ రోజు వైసీపీ అధినేత జగన్‌తో భేటీ
కష్టకాలంలో అండగా నిలిచినందుకు అధినేతకు కృతజ్ఞతలు
వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగన్
దాదాపు 140 రోజుల పాటు జైల్లో ఉన్న వంశీ


2

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ



- మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
- వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- 15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి


తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ చేరుకున్నారు.శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ


2

వరంగల్ కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు
మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా దంపతులు
ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ
జిల్లా రాజకీయ పరిణామాలపై హైకమాండ్‌కు నివేదిక సమర్పణ
మంత్రిగా తాను తప్పు చేయలేదన్న సురేఖ
వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కొండా మురళి
కుమార్తె రాజకీయ భవిష్యత్తును సమర్థించుకున్న కొండా దంపతులు

# జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం



- అనుభవజ్ఞులకు అత్యధిక జీతాలు అందిస్తున్న నగరంగా హైదరాబాద్
- ఉద్యోగంలో కొత్తగా చేరే ఫ్రెషర్స్‌కు చెన్నైలో బెస్ట్ శాలరీలు
- ఇండీడ్ 'పేమ్యాప్ సర్వే'లో వెల్లడైన కీలక విషయాలు
- ఢిల్లీ, ముంబైలలో జీవన వ్యయానికి సరిపోని జీతాలు
- జీతాల విషయంలో ఐటీ రంగం ఆధిపత్యం యథాతథం

భారతదేశంలో ఉద్యోగ వేతనాల విషయంలో సరికొత్త ట్రెండ్ మొదలైంది. ఒకప్పుడు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాలు మాత్రమే అధిక జీతాలకు చిరునామాగా ఉండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా దక్షిణాది నగరాలైన చెన్నై, హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్ వంటి నగరాలు కొత్త శాలరీ హాట్‌స్పాట్లుగా ఎదుగుతున్నాయి. ప్రముఖ జాబ్ పోర్టల్ 'ఇండీడ్' విడుదల చేసిన - మిగతా 2 లో

## భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయ్



మోదీ వ్యాఖ్యలకు ఘనా పార్లమెంట్ ఆశ్చర్యం
రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగం
ఘనా పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోదీ
'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'

భారత్ బలంగా ఉంటే మరింత స్థిరమైన, సంపన్నమైన ప్రపంచానికి దోహదపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. భారత్‌లో 2500 రాజకీయ పార్టీలు ఉన్నాయని మోదీ చెప్పగానే పార్లమెంట్‌లోని సభ్యులంతా ఆశ్చర్యంతో నవ్వులు చిందించారు.మళ్లీ చెబుతున్నా అంటూ భారత్?లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయని అన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుందని, అది ప్రజలను ఏకం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే గౌరవానికి మద్దతు ఇస్తుందని, మానవ హక్కులను మిగతా..2లో


# టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్

- టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్ ఏర్పాటు
- ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్, నిరంతర పర్యవేక్షణ
- ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్ల అనుసంధానం
- వర్చువల్ విధానంలోనూ వైద్య నిపుణుల సలహాలు, సూచనలు
- దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తరించాలని ప్రభుత్వ ప్రణాళిక



ఏపీలో ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించారు. ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది.ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. - మిగతా 2 లో

# రాయచోటిలో ఉగ్రవాదుల అరెస్ట్



రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టయ్యారు
ఉగ్రవాదుల భార్యలను సైతం అరెస్ట్ చేశాం
రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ
అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కీలక వ్యాఖ్యలు

రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టయ్యారు. ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదుల భార్యలను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. గురువారం రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. అబూబకర్ సిద్దిక్ అలియాస్ సిద్దిక్ ఐదేళ్ల క్రితం రాయచోటిలోనే వివాహం చేసుకున్నాడని తెలిపారు.ఇక మరో ఉగ్రవాది మన్సూర్ 10 ఏళ్ల కిందట - మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## టాటా సంస్థ సహకారంతో
## రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్

సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది.అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలో-అప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి.ప్రస్తుతం మొదటి దశలో కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

## రాయచోటిలో ఉగ్రవాదులు అరెస్ట్

ఈ ప్రాంతంలోనే వివాహం చేసుకున్నాడని వివరించారు. అయితే వీరిద్దరి భార్యలను అనుమానాస్పద రీతిలో అరెస్టు చేశామని తెలిపారు. అదీకాక.. ఈ ఇద్దరు ఉగ్రవాదులు టెక్నీకల్ ఎక్స్‌పర్ట్స్ అని చెప్పారు. ఆ క్రమంలోనే వీరి నివాసాల్లో మందు గుండు సామగ్రి దొరికిందన్నారు. స్థానికంగా దొరికే వస్తువులతోనే వీరు బాంబులు తయారు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు.వీరు రాయచోటిలో స్థిరపడిన అనంతరం 2013లో కర్ణాటకలోని మల్లేశ్వరంలో బాంబు పేలుళ్ల ఘటనలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. ఈ ఉగ్రవాదుల వద్ద దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చెందిన మ్యాప్ ఉందని చెప్పారు. ఇక రైల్వే నెట్ వర్క్ సైతం ఈ ఉగ్రవాదుల వద్ద లభ్యమైందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆలూమా అనే ఉగ్రవాద సంస్థలో వీరిద్దరు కీలక వ్యక్తులుగా ఉన్నారన్నారు. వీరిద్దరిపై లోతుగా విచారణ జరుపుతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు.

## జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం



'పేమ్యాప్ సర్వే'లో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.దేశవ్యాప్తంగా 1,311 యాజమాన్యాలు, 2,531 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదికను రూపొందించారు. కరోనా అనంతర ఆర్థిక వ్యవస్థలో జీతాల ప్రమాణాలు, రంగాల వారీగా ధోరణులు, ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసుకోవడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం.

### ఫ్రెషర్లకు చెన్నై.. అనుభవజ్ఞులకు హైదరాబాద్!

ఈ సర్వే ప్రకారం, ఉద్యోగ జీవితాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్న ఫ్రెషర్లకు (0-2 ఏళ్ల అనుభవం) చెన్నై నగరం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తోంది. ఇక్కడ అన్ని రంగాల్లో కలిపి ఫ్రెషర్లు నెలకు సగటున రూ. 30,100 జీతం అందుకుంటున్నారు. మరోవైపు, మధ్యస్థాయి, సీనియర్ స్థాయి (5-8 ఏళ్ల అనుభవం) ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందించడంలో హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ అనుభవజ్ఞులు నెలకు రూ. 69,700 వరకు సంపాదిస్తున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామం, కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లాలనుకునే వారికి హైదరాబాద్ ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా మారుతోందని సూచిస్తోంది.

### మారుతున్న ఉద్యోగ సమీకరణాలు

గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా ఉద్యోగుల జీతాలు సగటున 15 శాతం పెరిగినప్పటికీ, ఈ వృద్ధి సంప్రదాయ ఆర్థిక కేంద్రాలకే పరిమితం కాలేదని నివేదిక పేర్కొంది. "జీతాల విషయంలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఉద్యోగులు ఇప్పుడు జీవన వ్యయంతో పాటు కెరీర్ అవకాశాలకు అనుగుణంగా జీతాలు లభించే నగరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మా డేటా ప్రకారం, అవకాశాలు ఇకపై కేవలం పెద్ద మెట్రో నగరాలకే పరిమితం కాలేదు, అవి ఇతర నగరాలకు కూడా విస్తరిస్తున్నాయి," అని ఇండీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశి కుమార్ వివరించారు.

### ఖరీదైన నగరాలు.. తక్కువ సంతృప్తి

సర్వేలో పాల్గొన్న వారిలో 69 శాతం మంది ఉద్యోగులు తాము నివసిస్తున్న నగరాల్లో జీవన వ్యయానికి తగినట్లుగా తమ ఆదాయం లేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఢిల్లీ (96%), ముంబై (95%), పుణె (94%), బెంగళూరు (93%) వంటి ఖరీదైన మెట్రో నగరాల్లో ఈ అసంతృప్తి అత్యధికంగా ఉంది. దీనికి విరుద్ధంగా చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతా వంటి నగరాలు తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా ఉండటంతో, ఉద్యోగులకు ఆర్థికంగా కొంత వెసులుబాటు లభిస్తున్నట్లు తెలుస్తోంది.

### ఐటీ రంగం హవా

రంగాల వారీగా చూస్తే, అన్ని స్థాయిల అనుభవజ్ఞులకు అధిక జీతాలు అందించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ/ఐటీఈఎస్) రంగం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. డిజిటల్, ఏఐ ఆధారిత నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండే ఇందుకు ప్రధాన కారణం. ఈ రంగంలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నుంచి హెచ్ఆర్ ఇంజనీర్ల వరకు వివిధ హోదాల్లోని ఫ్రెషర్లు సగటున రూ. 25,000 నుంచి రూ. 30,500 మధ్య జీతం పొందుతున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రోత్సహిస్తుందని తెలిపారు. 'ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ కాదు. అది మా ప్రాథమిక విలువల్లో ఒక భాగం. వివిధ రాష్ట్రాలను 20 విభిన్న పార్టీలు పాలిస్తున్నాయి. 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయి. భారత్?కు వచ్చిన వారందరినీ మా దేశ ప్రజలు ఆత్మీయంగా స్వాగతించడానికి అదే కారణం. ఇదే స్ఫూర్తి వల్లే భారతీయులు ఎక్కడికి వెళ్లినా సులభంగా కలిసిపోతారు'అని ప్రధాని మోదీ చెప్పారు. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత ఘనా పార్లమెంటే స్పీకర్ అల్బన్ కింగ్స్‌ఫోర్డ్ సుమనా బాగ్బిన్ కూడా మోదీ చెప్పిన 2,500 రాజకీయ పార్టీలు అనే పదాన్ని రిపీట్ చేశారు. మోదీతో సహా పార్లమెంట్‌లో ఉన్న అందరూ మళ్లీ నవ్వారు.

## భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయ్

### 'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ప్రపంచానికి బలమైన స్తంభంలాంటిదని మోదీ చెప్పారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ పాలనలో విశ్వసనీయమైన, ప్రభావవంతమైన సంస్కరణల కోసం పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవం, గ్లోబల్ సౌత్ ఎదుగుదల, మారుతున్న జనాభా, ప్రపంచ వేగం ,స్థాయికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, మంచి పాలన కారణంగా త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రజలు శాంతి, భద్రత, అభివృద్ధిపై తమ విశ్వాసాన్ని తిరిగి ఉంచారని పేర్కొన్నారు. గత ఏడాది వరుసగా మూడోసారి ఒకే ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకున్నారని తెలిపారు.రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీని 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశం సత్కరించింది. రాజధాని ఆక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ ద్రమానీ, ప్రధాని మోదీకి ఈ అవార్డును అందజేశారు. అనంతరం మోదీ మాట్లాడుతూ, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఘనా తర్వాత గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్తారు. ఆ తర్వాత అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లోనూ పర్యటించనున్నారు.

## కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ

### మొదటిపేజీ తరువాయి

అనే కోణంలో అధ్యయనం చేయగా ఎలాంటి సంబంధం లేదని తేలింది."

**కరణ్ మదన్, ఎయిమ్స్ వైద్యులుస్పందించిన సీరమ్ ఇన్స్టిట్యూట్**

కొవిషీల్డ్ వ్యాక్సిన్?ను ఉత్పత్తి చేసిన సీరమ్? ఇన్స్?ట్యిటూట్? ఆఫ్ ఇండియా సంస్థ సైతం ఈ అంశంపై స్పందించింది. భారత ప్రభుత్వానికి చెందిన %×జవీ=%, ఎయిమ్స్? లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు ఈ మరణాలకు సంబంధం లేదని చెప్పినట్లు పేర్కొంది. కేంద్ర ఆరోగ్య శాఖ సహకారంతో సురక్షితంగా, శాస్త్రీయంగా రూపొందించినట్లు తెలిపింది.

**సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఫైర్**

మరోవైపు సిద్ధరామయ్య వ్యాఖ్యలపై బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె, సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్-19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించారు. ఇది ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దు. ఇవి లక్షల మంది ప్రాణాలను రక్షించాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా జరిగాయి. ఈ టీకాలపై నిందలు మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం' అని ఆమె రాసుకొచ్చారు.

**కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టత**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యల నేపథ్యంలో బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టతను ఇచ్చింది. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని క్లారిటీ ఇచ్చింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని వెల్లడించింది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు తేలినట్లు వెల్లడించింది.

**అసలు సిద్ధరామయ్య ఏం అన్నారు?**




గత నెలలోనే కర్ణాటకలోని హసన్ జిల్లాలో గుండెపోటుతో దాదాపు 20 మందికి పైగా మరణించడంపై సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. డాక్టర్? రవీంద్ర నాథ్ నేతృత్వంలోని కమిటీని పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానాన్ని వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణం అవుతాయని వెల్లడించాయని గుర్తు చేశారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు చెప్పారు.

## "అమర్‌నాథ్" యాత్ర షురూ!



### మొదటిపేజీ తరువాయి

భక్తి పాటలతో మార్మోగింది. మంచు నుంచి శివలింగం ఏర్పడినందున దీనిని బాబా బర్ఫానీ అని కూడా పిలుస్తారు.రెండో బ్యాచ్‌లో భాగంగా 5,200 మంది యాత్రికులు బేస్ క్యాంపు నుంచి అమర్‌నాథ్ క్షేత్రానికి పయనమైనట్టు అధికారులు తెలిపారు. అమర్?నాథ్ యాత్ర అధికారికంగా జులై 3న ప్రారంభమైంది. 38 రోజుల పాటు జరిగే ఈ యాత్ర ఆగస్టు 9న ముగియనుంది. ఈ యాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లను శ్రీ అమర్?నాథ్ పుణ్యక్షేత్ర బోర్డ్ చూసుకుంది. మంచు రూపంలోని శివయ్యను జీవిత కాలంలో ఒక్కసారి దర్శించిన పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అందుకే ఎంత కష్టమైన ఈ యాత్రను చేయడానికి సిద్ధపడతారు. కొండలు కోనలు దాటుకుంటూ ముందు సాగుతుంటారు.ఇక ఈ ఏడాది సుమారు 5 లక్షలకు పైగా యాత్రికులు పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా యాత్రికుల సౌకర్యార్థం వారు వెళ్లే మార్గాల్లో వైద్య సౌకర్యాలు, ఆహారం, వసతితోపాటు వారి భద్రతా దృష్ట్యా సీసీటీవీ, డ్రోన్ నిఘాతో పాటు హెల్ప్ డెస్క్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉగ్రదాడుల హెచ్చరికల నేపథ్యంలో స్థానిక బలగాలతో పాటు కేంద్ర మిలిటరీ దళాలను మోహరించారు. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై ఉగ్రవాద దాడి తర్వాత భద్రతా కారణాల దృష్ట్యా పహల్గాంతో పాటు బల్తాల్ మార్గాలను నో-ఫ్లై జోన్‌గా ప్రకటించారు. జమ్ము నుంచి బాల్తాల్?, పహల్గాంలోని బేస్ క్యాంపులకు యాత్రికుల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సర్వీస్?లోతోపాటు ఇతర లాజిస్టికల్ ఏర్పాట్లు చేశారు.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

### మొదటిపేజీ తరువాయి

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ ఈ రోజు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. సుమారు 140 రోజుల పాటు జైలు జీవితం గడిపి బుధవారం విడుదలైన ఆయన, మరుసటి రోజే జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.తన సతీమణి పంకజశ్రీతో కలిసి జగన్ నివాసానికి వెళ్లిన వంశీ, కష్టకాలంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచినందుకు అధినేతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్.. వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. జైలులో ఉన్న సమయంలో వంశీ అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.కాగా, కూటమి ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే వంశీపై మొత్తం 11 కేసులు నమోదు చేసి వేధించారని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ కేసుల కారణంగానే ఆయన సుమారు నాలుగున్నర నెలల పాటు విజయవాడ జైలులో ఉండాల్సి వచ్చిందని వారు దుయ్యబడుతున్నారు.వంశీకి న్యాయస్థానంలో బెయిల్ లభించినా, దానిని రద్దు చేయాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించడంతో ఆయన బుధవారం



## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ



### మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు.రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

**హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్..**

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు.అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు.జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శు క్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ

### మొదటిపేజీ తరువాయి

తెలంగాణ కాంగ్రెస్‌లో, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజుకున్న వర్గపోరు ఇప్పుడు హైకమాండ్ వద్దకు చేరింది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి గురువారం హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై వారు తమ వాదనలతో కూడిన ఒక నివేదికను ఆమెకు అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.సమావేశం అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ, మంత్రిగా తాను తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నానని, ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఫైళ్లను ఎవరైనా పరిశీలించుకోవచ్చని అన్నారు. తమ కుమార్తె సుశ్మిత రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ, తన భవిష్యత్తును నిర్మించుకునే హక్కు సుశ్మితకు ఉందని ఆమెను సమర్థించారు.కొండా మురళి మాట్లాడుతూ, తాను బీసీల ప్రతినిధినని, ప్రజల మద్దతు తనకే ఉందని అన్నారు. "నేను ఎవరికీ భయపడను, నాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇటీవల కొండా మురళి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలపై చేసిన



వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. దీంతో పలువురు నేతలు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చినప్పటికీ, ఆయనకు షోకాజ్ నోటీసు జారీ అయింది. అయినప్పటికీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య తమ పదవులకు రాజీనామా చేయాలని మురళి డిమాండ్ చేశారు. వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య సురేఖ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూడా మురళి ఆరోపించినట్లు సమాచారం. పరకాల నియోజకవర్గంలో తమ కుమార్తె సుశ్మితను పోటీకి దింపాలని కొండా దంపతులు భావిస్తుండటంతో, అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గంతో తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా దంపతుల భేటీ చర్చనీయాంశంగా మారింది.

# సంపాదకీయం

## మౌలిక వసతులతో ప్రగతికి బాటలు

దేశ ప్రగతి మౌలిక సదుపాయాల వృద్ధిపై ఆధారపడి ఉంటుంది. పౌరులకు అవసరమైన సేవలు అందించడం వీటితో సాధ్యపడుతుంది. మౌలిక సదుపాయాల కల్పన ఒక్క రోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలతో ప్రభుత్వాలు పనిచేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో ఇతర దేశాలపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధితో దేశీయంగా సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ, అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. మన దేశం అంతర్జాతీయ అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందడంలో ఈ వసతులదే కీలక భూమిక. దీనిని గుర్తించిన నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దార్శనిక దృక్పథంతో పనిచేస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతను కల్పించింది. వీటి కల్పనలో స్థిరమైన వృద్ధిని కొనసాగించడం, జాప్యాన్ని నివారిస్తూ సకాలంలో ప్రాజెక్టులను పూర్తిచేయడం మరొక కీలక అంశం. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ పనిచేస్తేనే నిర్ధారిత లక్ష్యాలను చేరుకోగలం. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను పట్టణాలతో అనుసంధానించే ప్రక్రియలో భాగంగా గ్రామీణ రహదారుల నిర్మాణం గత 11 సంవత్సరాలలో వేగం పుంజుకోవడం శు భపరిణామం. దేశంలో దాదాపుగా 99 శాతం గ్రామాలను అనుసంధానించే కార్యక్రమం పూర్తిచేశారు. రైల్వే లైన్ల డబ్లింగ్, రైలు మార్గాల విద్యుదీకరణ, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తొలిసారిగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ స్వదేశీ సెమీ, హై స్పీడ్ రైళ్లు పరుగులు తీయడం నిర్ధారిత లక్ష్యాన్ని చేరుకోవడానికి నిదర్శనం. అందుబాటు వ్యయంతో ప్రజలకు విమాన ప్రయాణ స్వప్నాన్ని సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేసింది. గత దశాబ్ద కాలంలో 85 విమానాశ్రాయాల నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటితో పాటు 73 విమానాశ్రయాలు, 13 హెలిపోర్టులు, 2 జల విమానాశ్రయాలను ఉడాన్ పథకంతో అనుసంధానించారు. పెద్ద నగరాలకు పరిమితమైన మెట్రో రైలు సౌకర్యాన్ని గత పదేళ్లలో 23 నగరాలకు చేరువ చేశారు. రవాణా వ్యయాన్ని తగిస్తూ అంతర్జాతీయ వాణిజ్యానికి చేయూతనిస్తూ అంకుర సంస్థలు, వ్యాపారులు, రైతులకు నూతన అవకాశాలను చేరువ చేయడానికి కృషి చేస్తున్నారు. పీఎం గతిశక్తి జాతీయ బృహత్ ప్రణాళిక(ఎన్‌ఎంపీ)లో భాగంగా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమగ్ర, సమీకృత ప్రణాళిక రూపొందించే దిశగా ఒక ప్రగతిశీల విధానంగా దీనిని తీర్చిదిద్దారు. 2014 నుంచి 2024 మధ్య రోడ్డు రవాణా, జాతీయ రహదారుల బడ్జెట్ 570 శాతం పెరిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో 400 వందే భారత్ రైళ్ల తయారీ లక్ష్యంలో భాగంగా ప్రస్తుతం 136 రైళ్లు ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. అలాగే రోజువారీ జాతీయ రహదారుల సగటు నిర్మాణ వేగం 2025లో 34 కిలోమీటర్లకు చేరింది. రైలు ప్రయాణ మరణాల తగ్గింపు లక్ష్యంగా 2024 నుంచి రైల్వే బడ్జెట్‌ను 9 రెట్లు పెంచారు. 2014లో 248 కిలోమీటర్లకు పరిమితమైన మెట్రో సౌకర్యాన్ని 2025 నాటికి 1013 కిలోమీటర్లకు కేంద్ర ప్రభుత్వం విస్తరించింది. గడచిన ఐదేళ్లలో 3600 కిలోమీటర్ల మేర హై స్పీడ్ కారిడార్లను నిర్మించారు. అమృత్, అమృత్ 2.0 పథకాలలో భాగంగా 6,933 పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను పూర్తిచేశారు. 2014 నుంచి గ్రామీణ ప్రాంతాలలో 3.96 లక్షల కిలోమీటర్ల రహదారులను నిర్మించారు. జాతీయ రహదారుల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. 2020%-%21లో రోజువారి సగటున 37 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేస్తూ సరికొత్త రికార్డు లిఖించారు. ఢిల్లీ%-%వడోదర ఎక్స్‌ప్రెస్ వేలో 2.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల కాంక్రీట్ పేవ్‌మెంట్‌ని కేవలం 24 గంటల్లో పూర్తిచేశారు. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవల ప్రారంభించారు. పదివేల అడుగుల ఎత్తున ప్రపంచంలోనే అత్యంత పొడవైన హైవే సొరంగం అటల్ టన్నెల్ నిర్మాణం దేశానికే గర్వకారణం. సుదర్శన్ సేతు నిర్మాణం, ముంబాయిలో నిర్మించిన అటల్ సేతు, నూతన పంబన్ వంతెన వంటివి మౌలిక వసతుల కల్పనలో కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనాలు. దశాబ్దాలుగా పూర్తికాని యూపీలోని సరయూ నహర్ ఇరిగేషన్ కెనాల్, బీహార్‌లోని కోసీ రైల్ మహాసేతు, కేరళలో కొల్లాం బైపాస్ ప్రాజెక్టు, బ్రహ్మపుత్ర నదిపై బోగీబీల్ రైలు%-%రోడ్డు వంతెన, ఢిల్లీ చుట్టూ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే వంటివి పూర్తిచేశారు. మౌలిక వసతుల కల్పన, అనుసంధానంలో జరిగిన వృద్ధి వల్ల దేశీయంగా, అంతర్జాతీయంగా వ్యాపార, వాణిజ్య రంగాలు బలోపేతమవుతాయి. తద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల ఆర్థిక పురోభివృద్ధి మరింత మెరుగవుతుంది. భవిష్యత్ భారతావనికి అవసరమైన మౌలిక వసతుల కల్పన దశాబ్దకాలంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది.

## మస్క్ 'కాల్పుల విరమణ'!




అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సభల్లో డోనాల్డ్ ట్రంప్ వెనుకనో, పక్కనో అంతెత్తు గెంతుతూ... ఆయన అధ్యక్షుడయ్యాక తరచుగా వైట్ హౌస్‌కు సంతాన సమేతంగా వస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎలాన్ మస్క్ నాలుగు రోజులపాటు ట్రంప్‌తో బహిరంగ యుద్ధానికి దిగి, ఇంతలోనే బుధవారం నాడు దానికి శుభం కార్డు వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తరచు ఒకటిగానే కనబడే రాజ్యశక్తి, ధనశక్తి నిజంగా కొట్లాటకు దిగితే చివరాఖరికి రాజ్యశక్తిదే పైచేయి అవుతుందని ఈ స్వల్పకాల ఉపాఖ్యానం నిరూపించింది. అధికారంలోకొచ్చినప్పటి నుంచీ ట్రంప్‌కు దాదాపు ప్రతిపక్షం లేదు. ఆయన పాలనపై ఓ కన్నేసి ఉంచాల్సిన అమెరికన్ కాంగ్రెస్ నిరాసక్తంగా ఉంది. వలస విధానం అంశంలో కోర్టులు కాదంటున్నా పంతం నెగ్గించుకుంటున్నారు. ఒకటి రెండు మినహా మిగిలిన విశ్వవిద్యాలయాలు ఆయనకు తలొంచాయి. మీడియా సరేసరి. పర్యవసానంగా ఆయన తలచుకున్నదే ధర్మం, ఆయన అమలుచేసేదే న్యాయం! మన పురాణాల్లో వైరభక్తి అనేది ఒకటుంది. శాపవశాత్తూ శ్రీమహావిష్ణువుకు దూరం కావాల్సివచ్చిన ద్వారపాలకులు జయవిజ యులు... సత్వర శాపవిమోచనకు ఆయనతో మూడు జన్మల్లో వైరానికి దిగి, ఆయన చేతుల్లోనే హతమారి తిరిగి చేరువవుతారు. ట్రంప్%-%మస్క్ వైరం నిండా నెల్లాళ్లయినా కొనసాగలేదు. ట్రంప్%-%మస్క్‌ల బంధం ఏడాది క్రితం వరకూ ఎవరూ ఊహించలేదు. మస్క్ తన దారిన తాను 'ఇన్నొవేషన్ గురు' అనిపించుకుంటూ ప్రయోగాలు చేశారు. భవిష్యత్తంతా ఎలక్ట్రిక్ కార్లదే అని నమ్మి ఖరీదైన టెస్లా కారును ఆవిష్కరించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన ట్విటర్‌ను కొన్నాడు. ఈ భూమికి భవిష్యత్తు లేదని, అంగారకుడిపై ఆవాసాలు నిర్మించుకోవటమే ప్రత్యా మ్నాయమని అందరి చెవుల్లో హోరెత్తుతూ నిజమేనని భ్రమింపజేస్తున్నాడు. ఈలోగా హైపర్‌లూప్ రైళ్ల ఆలోచనను వదిలారు. ఇంతలో డెమాక్రటిక్ పార్టీ పెద్దలతో, ముఖ్యంగా మొన్న అధ్యక్ష ఎన్ని కల్లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కమలా హ్యారిస్‌తో తేడా వచ్చింది. తాను భారీగా విరాళాలి చ్చినా తన కొత్త సాంకేతికతలను నిర్లక్ష్యం చేశారని అలిగాడు. అంతే... ఉదారవాదానికి స్వస్తిపలికి నిరుడు మితవాది ట్రంప్‌కు చేరువయ్యాడు. ఆయన ప్రచార సభలకైన వ్యయంలో అత్యధిక వాటా మస్క్‌దే. దాదాపు 30 కోట్ల డాలర్ల విరాళం ఇవ్వటమే కాదు... వచ్చే ఏడాది నవంబర్‌లో 435 స్థానా లుండే ప్రతినిధుల సభకు జరగబోయే ఎన్నికలకు 10 కోట్ల డాలర్లు ఇవ్వటానికి వాగ్దానం చేశాడు. ట్రంప్%-%మస్క్‌ల మైత్రి ఉభయతారకమైనది. ట్రంప్‌కు సొంతంగా ఉన్న సామాజిక మాధ్యమం ట్రూత్, మస్క్ నేతృత్వంలోని ఎక్స్ ఒక్కటై అమెరికా ప్రజానీకాన్ని తమ దారికి మళ్లించుకోవటంలో కృతకృత్యులయ్యారు. డెమాక్రటిక్ పార్టీ ప్రచార లోపాలు కూడా తోడవటంతో అవలీలగా ట్రంప్ విజయం సాధించారు. అధికారంలోకొచ్చాక ప్రభుత్వోద్యోగులను సాగనంపే డోజ్‌లో కీలకపాత్ర పోషించాలని మస్క్ ఉబలాటపడినా అది కాస్తా వివేక్ రామస్వామికి పోయింది. 'ఉరితీతలు కాదు... ఊచకోతలే' అంటూ భారీయెత్తున సిబ్బందిని కత్తిరిస్తానని చెప్పిన మస్క్‌కు అది నిరాశ కలిగించినా, త్వరలోనే వివేక్ నిష్క్రమించేలా చేయగలిగారు. తనకు సన్నిహితుడైన జేర్డ్ ఐజాక్ మాన్‌కు అంతరిక్ష సంస్థ నాసా బాధ్యతలు అప్పగించాలన్నది మస్క్ ఆకాంక్ష. అదే జరిగితే సొంత సంస్థ స్పేస్ ఎక్స్‌కు నాసాను తాకట్టుపెడతాడన్న భయం ట్రంప్‌కు లోలోన ఉంది. ఈ సంగతి అర్థమైన నాటినుంచీ మస్క్ రగిలిపోయారు. పర్యవసానంగా ట్రంప్ అత్యద్భుతమని ప్రకటించిన పన్ను కోతల బిల్లును ఆయన తప్పుబట్టారు. ఒకపక్క తాను ప్రభుత్వ సిబ్బందిని సాగనంపి ఖజానా కళకళల్లాడేలా చేస్తుంటే, ప్రభుత్వ రుణభారాన్ని మరో 3 లక్షల కోట్ల డాలర్లకు పెంచే పన్నుల తగ్గింపేమిటన్నది మస్క్ ప్రశ్న. తన కాంట్రాక్టు ముగిశాక మొదటగా ఆయన దీన్నే ఎత్తు కున్నారు. తనతో ఇన్నాళ్లూ కలిసిమెలిసి తిరిగి, మొదటినుంచీ ఈ బిల్లుపై అవగాహన ఉన్న మస్క్ ఇలా విమర్శించే సరికి ట్రంప్ ఆగ్రహం పట్టలేకపోయారు. ఆ తర్వాత జరిగిందంతా బహిరంగ యుద్ధం! వచ్చేసారి ఎన్నికల్లో డెమాక్రాట్లకు ఆర్థిక సాయం అందిస్తానన్న బెదిరింపు మొదలుకొని బాలలపై లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎపిస్టిన్‌తో ట్రంప్‌కు గల సంబంధాలు బయటపెడతాననేవరకూ మస్క్ మాటలు జారారు. ప్రతిగా స్పేస్ ఎక్స్ కాంట్రాక్టులు రద్దుచేస్తానని, ఇవ్వబోయే కాంట్రాక్టులు జెఫ్ బెజోస్ నేతృత్వంలోని బ్లూ ఆరిజన్‌కూ, బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ ఉమ్మడి భాగస్వామ్య సంస్థ యునైటెడ్ లాంచ్ అలయెన్స్‌కూ కట్టబెడతానని ట్రంప్ బెదిరించారు. డెమాక్రాట్లకు విరాళమిస్తే పర్యవసానాలెలా ఉంటాయో చూపిస్తానని హెచ్చరించారు. తీరిగ్గా లెక్కలేసుకున్నాక ఈ కయ్యం వల్ల కలిసొచ్చేదేమీ లేదని మస్క్ గ్రహించినట్టున్నారు. 'కాల్పుల విరమణ' ప్రకటించటంతోపాటు 'సారీ' చెప్పారు. ఏడాది నుంచి అవిభక్త కవలల్లా ఎక్కడికెళ్లినా జంటగా పోతూ, మస్క్‌ను 'సహ అధ్యక్షుడు' అని అందరూ వేళాకోళం చేసేలా వ్యవహరించిన వీరిద్దరూ మునుపటి మాదిరే మళ్లీ సన్నిహితులవుతారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. హృదయం అద్దం లాంటిది, పగిలితే అతకదంటారు. కనుక చెలిమి చిగురించినా మునుపటి స్థాయిలో ఉండకపోవచ్చు. కానీ ఈ ఉపాఖ్యానంలో ప్రపంచ ప్రజానీకం నేర్చుకోవాల్సిన గుణపాఠం ఒకటుంది. వ్యక్తులైనా, పార్టీలైనా పరస్పరం లాభదాయకం, పంపకాలు బాగుంటాయనుకుంటే కూటములు కడతారు తప్ప, తమను ఉద్ధరించటం కోసం కాదని వారు గ్రహించాలి.

## ఆకాశంలో విషాదం!





గుజరాత్‌లోని అహమ్మదాబాద్ నుంచి 242 మంది ప్రయాణికులతో లండన్ బయల్దేరిన ఎయిరిండియా సంస్థ విమానం బోయింగ్%-787-%8 డ్రీమ్‌లైనర్ టేకాఫ్ అయిన కాసేపటికే గురువారం ప్రమాదానికి లోనై కూలిపోవటం ఎంతో విషాదకరం. మన విమానాలు ఎంతో సురక్షితమైనవనీ, ప్రమాదాలకు ఆస్కారం లేనివనీ పేరుంది. ఇప్పుడు కూలిపోయిన విమానం పదకొండేళ్లుగా వినియోగంలో ఉంది. ఈ తరహా విమానాల స్థానంలో కొత్తవి కొనుగోలు చేసే ఆలోచన కూడా ఉంది. ఇంతలోనే ఈ దురదృష్టకర సంఘటన జరిగింది. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ ముఖ్య మంత్రి విజయ్ రూపానీ సహా 169 మంది భారతీయులు కాగా, 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ వాసులు, కెనడావాసి ఒకరు వున్నారని ఎయిరిండియా సంస్థ ప్రకటన చెబు తోంది. వీరిలో ఒక్కరు గాయాలతో బయటపడ్డారు. భవనంపై ఈ విమానం కూలడంతో అందులో కూడా మరణాలు సంభవించాయని, చాలామంది గాయపడ్డారని అంటున్నారు. వర్తమాన యుగంలో దేశాల మధ్య అనుసంధానం బాగా పెరిగింది. వ్యాపారం, వాణిజ్యం, చదువు, ఉపాధి, పర్యాటకం లాంటి ఎన్నెన్నో అవసరాల నిమిత్తం ఒకచోటనుంచి మరో చోటుకు ప్రయాణిస్తున్నవారి సంఖ్య పదేళ్ల క్రితంతో పోల్చినా ఎన్నో రెట్లు పెరిగింది. ఒకప్పుడు సంపన్న వర్గాల సొంతం అను కునే విమానయానం ఇవాళ మధ్యతరగతి పౌరులకు సైతం జీవితావసరంగా మారింది. ఎప్పటికప్పుడు అందుబాటులోకొస్తున్న సాంకేతికతలు విమానయానాన్ని సురక్షితం చేశాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మానవ తప్పిదాలకు ఆస్కారం ఉంటుంది గనుక విమాన గమనాన్నీ, దాని తీరుతెన్నులనూ నిర్దేశించగల మెకానికల్, హైడ్రో మెకానికల్ నియంత్రిత వ్యవస్థలు ప్రవేశించాయి. ఇందువల్ల పైలెట్ ఒక కమాండ్ ఇవ్వగానే దానికి సంబంధించిన అనుబంధ మార్పులన్నీ ఒకదాని వెంబడి మరోటి వేగంగా పూర్తవుతాయి. ఈ క్రమంలో ఎక్కడ లోపం కనిపెట్టినా సెన్సర్లు గుర్తిస్తాయి. ఆ వెనకే తక్షణం సరిచే యగల వ్యవస్థలకు సంకేతాలిస్తాయి. ఏకకాలంలో అనేక పనుల్ని క్షణాల్లో చేయగలిగే ఈ వ్యవస్థల కారణంగా పైలెట్ల పని గతంతో పోలిస్తే చాలా మేరకు తగ్గిందనే చెప్పాలి. అయితే పైలెట్ సొంతంగా ఆలోచించాల్సిన అవసరం లేకపోవటం ఇందులోని బలహీ నత. ఏ వృత్తిలోనైనా అనుభవపూర్వకంగా తెలుసుకోగలిగినవెన్నో ఉంటాయి. అన్నీ యంత్రాలే చేయటం ఆ అనుభవాలకు పరిమితులు విధిస్తుంది. మరి ఇంత సాంకేతికాభివృద్ధి జరిగినా ప్రమాదం ఎలా సంభవించిందన్నదే ప్రశ్న. ఒక మాదిరి విశాలంగా, ఒకేసారి 290 మంది ప్రయాణించగల ఈ మోడల్ విమానాలను ప్రపంచవ్యాప్తంగా ఎన్నో విమానయాన సంస్థలు వినియోగిస్తున్నాయి. ఎక్కడా ఆగకుండా ఏకబిగిన వేలాది కిలోమీ టర్లు ప్రయాణించగల సామర్థ్యం దీని సొంతం. అయినా ఈ విషాదం ముంచుకొచ్చింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం చోటుచేసుకుని ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. పైలెట్ నుంచి తక్షణ సాయం అవసరమని సూచించే 'మేడే కాల్' కూడా అందింది. ఆ మరుక్షణమే విమానం ప్రమాదంలో చిక్కుకుంది. దూరప్రయాణం కనుక ఇంధనం అధికంగా ఉంది. దాని వల్ల ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమానాశ్రయం చుట్టుపక్కల ఆవాసాలుండటం ఒక సమస్య. అందువల్ల ఆహారం కోసం వచ్చే పక్షులు విమానాలకు ముప్పు తెస్తాయి. అయితే ఇలాంటి సందర్భాల్లో 92 శాతం వరకూ పెద్దగా ప్రమాదం ఉండకపోవచ్చంటారు. మహా అయితే అత్యవ సర ల్యాండింగ్ తప్పకపోవచ్చు. కానీ ఆ మిగిలిన 8 శాతం మేర ముప్పు పొంచివున్నట్టే లెక్క. పక్షుల గుంపు విమాన మార్గంలో అడ్డు తగలటం, దానికుండే రెండు ఇంజన్లలోనూ అవి చిక్కు కోవటం వంటి కారణాలు ప్రమాదానికి దోహదపడ్డాయా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. అయితే ఈ డ్రీమ్‌లైనర్ రకం విమానాల్లో నిర్వహణా లోపాలున్నాయని చాన్నాళ్లుగా ఫిర్యాదు లందుతున్నాయి. వాటి పర్యవసానంగా విమానాలు కూలిపోవటం వంటివి చోటుచేసుకోలేదుగానీ అవి భారీ కుదుపులకు లోనై ప్రయాణికులు గాయపడిన ఉదంతాలున్నాయని ఏవియేషన్ సేఫ్టీ నెట్ వర్క్ (ఏఎస్ఎన్) గణాంకాలు చెబుతున్నాయి. నిరుడు జనవరిలో అలాస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం ప్రయాణంలో ఉండగా దానికి చిల్లుపడి చొచ్చుకొచ్చిన పెనుగాలి ధాటికి ప్రయాణికులు భయభ్రాంతులకు లోనయ్యారు. అప్రమత్తమైన పైలెట్ చాకచక్యంగా కిందకు దించటంతో ముప్పు తప్పింది. విమానం ఫ్యూజలాజ్ (ప్రయాణికులు కూర్చునే బాడీ) నిర్మాణం సక్రమంగా లేదని, అందువల్ల ముప్పు ఏర్పడే అవకాశమున్నదని బోయింగ్‌లో పనిచేసిన ఒక ఇంజనీర్ నిరుడు వెల్లడించినప్పుడు సంస్థ కొట్టిపారేసింది. విస్తృతంగా పరీక్షలు జరిపాక వెంటనే సమస్యాత్మకం అయ్యేదేమీ లేదని ప్రకటించింది. అయితే ఈ కంపెనీ రూపొందించిన 737 రకం విమానాలు రెండు 2018, 2019 సంవత్సరాల్లో కుప్పకూలి 346 మంది మరణించారు. ఈ రెండు ఉదంతాల్లోనూ తన నేరసంబంధ బాధ్యత నుంచి తప్పించుకోవటానికి అమెరికా ప్రభుత్వంతో గత నెలలోనే ఒప్పందానికొచ్చింది. ప్రభుత్వ పర్యవేక్షణను తప్పించుకునే ప్రయత్నం చేసినందుకు భారీయెత్తున జరిమానా చెల్లించింది. విమానాల తయారీలో నాణ్యతనూ, భద్రతనూ మరింత పెంచుతామని లిఖితపూర్వక హామీ ఇచ్చింది. ఈ దురదృష్టకర ఘటనపై జరిగే దర్యాప్తులో ఉత్పాదక సంబంధ లోపాలపై కూడా దృష్టి పెట్టాల్సివుంది. ఇదే సమయంలో విమానయాన సంస్థలన్నీ భద్రతపై మరింత శ్రద్ధపెట్టి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి.

## ఈ విమాన ప్రమాదానికి బాధ్యత ఎవరిది?

కొన్ని వేల విమానాలు ప్రపంచమంతా రోజూ తిరుగుతుంటాయి. అసాధారణ జాగ్రత్తలు, నిర్వహణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంటాయి. ముఖ్యంగా అత్యుత్తమ నైపుణ్యం కలిగిన పైలట్లు మాత్రమే విమానాలు నడుపు తారు. కాబట్టి చాలా తక్కువ ప్రమాదాలు ఏవియేషన్‌లో నమోదవుతాయి. అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 విమానానికి జరిగిన ఘోర ప్రమాదంతో విమాన ప్రయాణాలంటేనే వణికి పోవాల్సిన పనిలేదు..

### బహుముఖీన సృజనకారుడు.. ఖ్వాజా అహ్మద్ అబ్బాస్

నిత్యం వందలాది ప్రయాణికులను మోసుకుపోయే విమానాలను నడిపే పైలట్లు చివరి క్షణం వరకు సేఫ్‌గానే నడపాలని చూ స్తారు. కానీ, అత్యాధునిక సాంకేతిక సంపత్తి కలిగినవిగా పేరొం దిన బోయింగ్ విమానాలు పేక మేడల్లా కూలిపోవడం ఏమిటి? టేకాఫ్ జరిగిన నిమిషంలోనే అహ్మదాబాద్ విమానాశ్రయం అవతల దెబ్బతిన్న పక్షిలా జనావాసాలపై పడిపోవడం ఏమిటి?

మమ్మల్ని బీసీలలో చేర్చండి!

టేకాఫ్ దూరం ఇంత తక్కువనా?

ప్రమాదానికి ముందు విమానం కండిషన్ ఎలా ఉందన్నది ఒక ఎత్తయితే, టేకాఫ్ సమయంలో బయటపడిన విషయాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. రెండున్నర కిలోమీటర్లు రన్‌వేపై ప్రయాణించాల్సిన ఎయిరిండియా విమానం కేవలం ఒకటిన్నర కిలోమీటర్ దూరం మాత్రమే ప్రయాణించి టేకాఫ్ తీసుకోవడానికి కారణం ఏమిటి? అయితే ఈ విమానాన్ని 9 వేల పైగా గంటల ఫ్లయింగ్ అనుభవం ఉన్న సీనియర్ పైలట్ నడిపారు. ఇంత తక్కువ సమయంలో టేకాఫ్ చేయడమే ఈ ప్రమాదానికి కారణమా? అనేది తేల్చాలని వైమానిక నిపుణుల మాట.

సంతోషమే సంపదగా వెలుగుతున్న భూటాన్ - 1

విమానంలో అసాధారణ పరిస్థితులు..

ఢిల్లీ నుంచి అహ్మదాబాద్‌కు ఇదే ఫ్లైట్‌లో వచ్చిన ఆకాష్ అనే ఓ ప్యాసింజర్ ఈ విమానంలో అసాధారణ విషయాలను గమనించారు.. నేను ట్యాక్సీలో కూర్చున్నట్లుగా ఉంది. ఇందులో ఏసీలు పనిచేయడం లేదు. ఉక్కపోత భరించలేక ఇబ్బందులు పడుతున్నాం. సీట్ ముందున్న టీవీ స్క్రీన్‌లు, విమాన సిబ్బందితో మాట్లాడే పరికరం బటన్స్, సీటుపైన ఉండే లైట్లు ఏవీ పని చేయడం లేదు. మ్యాప్స్ కూడా పని చేయలేదు. అంతా అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. డ్రీమ్ లైనర్ గురించి చాలా గొప్పగా చెప్పాలనుకున్నాను కానీ, విమానం లోపల ఏవీ సరిగా పనిచేయలేదనీ, వరస్ట్ కండిషన్‌తో డ్రీమ్ లైనర్ ప్లేన్ ఉందని




కంప్లయింట్ చేస్తానంటూ ట్వీట్ చేశారు. ఆల్ రెడీ ప్రాబ్లమ్ ఉన్న ఇలాంటి విమానాన్ని ఎలా నడుపుతున్నారంటూ వీడియో ద్వారా ఆకాష్ ఎయిర్ ఇండియాను ప్రశ్నించాడు.

### ప్రజా సంక్షేమం మరుస్తున్న బ్యాంకులు..

ఎన్ని సార్లు మొరాయించిందంటే..

మెయింటెనెన్స్‌లో ఎయిర్ ఇండియా చూపిన నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ఏ మాత్రం శ్రద్ధ వహించినా వందలాది మంది ప్రాణాలు నిలిచేవని కొందరి విశ్లేషణ.. తాజాగా ప్రమాదం జరిగిన విమానం గతంలో పలుమార్లు మొరాయించిందని గడిచిన ఏడాది కాలంలో రెండుసార్లు సాంకేతిక సమస్యలు తలెత్తాయని వీరి అభిప్రాయం. గత జూన్‌లో ఈ విమానానికి ప్రమాదం తప్పిందని గత డిసెంబర్‌లో ఇదే ఫ్లైట్‌లో పొగలు వచ్చాయని దీనిపై డీజీసీఏ అలర్ట్ చేసినా ఎయిర్ ఇండియా పట్టించుకోలేదని వారంటున్నారు. విమానాలు ఎప్పుడూ తెల్ల ఏనుగులే.. సరిగా పని చేసినంత వరకు ఏ సమస్యా ఉండదు. లోపాలు ఏర్పడటం మొదలయితే వాటి నిర్వహణ ఖర్చులు భారీ స్థాయిలో ఉంటాయి. చిన్న చిన్న లోపాలు అని సర్దుకుని వెళ్లే క్రమంలోనే అనుకోని ప్రమాదాలు జరుగుతాయని చెబుతున్నారు.

### గ్రౌండ్ లెవల్‌లోనే ఏదో జరిగిందా?

పైలట్లకు విమానం టేకాఫ్ చేసేముందు 150 చెక్ లిస్టులను గమనించి ఓకే చేయాలనేది ప్రతి విమాన సంస్థకు స్టాండర్డ్ ప్రొసీజర్ ఉంటుంది. ఇవన్నీ ఓకే అయితేనే విమానం టేకాఫ్ చేస్తారు. ఎక్కడ చిన్న లోపం కనిపెట్టినా టేకాఫ్ కాదు. సాధారణంగా ఒక విమానంలో 50 వేల వరకు విడి భాగాలు ఉంటాయి. వీటిలో ఏ ఒక్కటి పని చేయకున్నా విమానం ప్రమాదానికి గురవుతుంది. అయితే నిన్న ప్రమాదానికి గురయిన విమానం ఒక నిమిషంలోపు టేకాఫ్ అయి వెంటనే ప్రమాదానికి గురయిదంటే విమానంలోనే ఎక్కడో లోపం ఉందని అనుమానాలు పెరుగుతున్నాయి. విమానం పనిచేయలేదంటూ పైలట్లు మేడే కాల్ చేసిన సెకన్లలోనే కూలిపోవడం ఇప్పటికైతే అంతుపట్టడం లేదు.

రెండు ఇంజన్లు ఎప్పుడూ ఫెయిల్ కావు!

విమాన ప్రమాదాలకు ప్రధానంగా సాంకేతిక లోపాలు, అనుభవం లేని పైలెట్లు, వాతావరణ బాగోలేకపోవడం వంటివి కన్పిస్తుంటాయి. ఈ సందర్భంగా దాదాపు 25 వేల ఫ్లయింగ్ గంటల అనుభవం ఉన్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో, కెప్టెన్ ఎస్ఎన్ రెడ్డి కొన్ని విషయాలు చెప్పారు. విమానంలో రెండు ఇంజన్లు సాధారణంగా విఫలం కావని, ఫ్యూయల్‌లో సమస్య ఉంటేనే అలా జరుగుతుందని ఆయన తేల్చి చెప్పారు. టేకాఫ్ పూర్తి కాకముందే విమానం నిర్ణీత ఎత్తు లో పైకి ఎగరక ముందే కింద కూలిపోయిందంటే పైలట్ల నియంత్రణకు కూడా సాధ్యం కాని ప్రమాదం జరిగిందనే అర్థం. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, బ్లాక్‌బాక్స్ డీకోడ్ చేస్తే తప్ప అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదానికి కచ్చితమైన కారణాలను చెప్పలేం. నిపుణులు, ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బోర్డు, డీజీసీఏ విచారణ జరిపిస్తాయి. మానవ తప్పిదమా? సాంకేతికత కారణమా? అనేది అప్పుడే తేలుతుందని ఆయన చెప్పారు.

### టాటాల ప్రతిష్ట చిన్నబోయిందా..?

విమానాల నిర్వహణలో దారుణ నిర్లక్ష్యం కారణంగానే టాటా వంటి కార్పొరేట్ దిగ్గజం కూడా తలవంచుకోవలసి వచ్చిందా? మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పారేసి భారం దింపుకుంటారా? ప్రయాణికుల ప్రాణాలను కాపాడటానికి ఏమైనా సీరియస్ చర్యలు తీసుకుంటారా అనేది ప్రశ్న. అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి ఏ ఉగ్రవాద సంస్థపైనో, ఉగ్రవాద చర్యపైనో సాకు చూపించి తప్పించుకోలేరన్నదే వాస్తవం. కేంద్ర ప్రభుత్వం ప్రమాద కారణాలని నిపుణుల పర్యవేక్షణలో కనుగొని తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి

## తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



విజయవాడ రూరల్ ,: క్షయ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాన్ని వంద శాతం సఫలం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు.గురువారం గొల్లపూడి కార్యాలయంలో క్షయ నిర్మూలన కార్యక్రమ గోడ పత్రికను (వాల్ పోస్టర్) ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టీబీ కేసులను గుర్తించి త్వరగా నివేదించడం మరియు క్షయవ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం అత్య వసరమని స్పష్టం చేశారు. సమాజంలో ముందుగా క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సకాలంలో చికిత్సలు మొదలు పెడితే వ్యాధి నయం అవుతుందని అన్నారు. క్షయవ్యాధి రహిత సమాజంగా మార్చే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. టీబీ వ్యాధిని సమర్థవంతంగా నియం త్రించడానికి ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన మోతదులో ట్రీట్మెంట్ ఇవ్వడం ద్వారా, బాధితులు భయపడకుండా, వివక్ష లేకుండా సరైన చికిత్స పొందేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలన్నీ తప్పనిసరిగా తమ దగ్గర నమోద్కెన టీబీ కేసులను అధికారికంగా ప్రభుత్వానికి నివేదించాల్సిన బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రతి ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ప్రైవేట్ వైద్యులు కూడా టీబీ కేసులను నమోదుచేయడం కేవలం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా చట్టబద్ధమైన కర్తవ్యమని, ని- క్షయ్ పోర్టల్ లో నమోదు చేసేలా లక్ష్యం నిర్దేశించు కొని చురుకుగా పని చేయాలన్నారు.

# వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



తిరుపతి : శ్రీనివాస మంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహించారు .ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు . ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

# ఏడాదిలోనే హామీలన్నీ నెరవేరుస్తున్నాము .

ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అభివృద్ధిని ప్రజలకు వివరించండి .

సోమందేపల్లి మండలం కేంద్రంలో పట్టణంలోని నాయకులు కార్యకర్తలతో

సమావేశం నిర్వహించిన మంత్రి సవిత..



పెనుకొండ : కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఎన్నికల భాగంగా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని మంత్రి సవిత తెలిపారు సోమందేపల్లి పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు సోమందేపల్లి పట్టణ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఒకపక్క సంక్షేమంతో పాటు మరొక పక్కా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఇప్పటికే మండల వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు ఈ నెల రోజులు పాటు ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అదేవిధంగా భవిష్యత్తులో ఏమి చేయబోతున్నామో కూడా వివరించాలని ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే అప్పటికప్పుడు పరిష్కరించాలని నాయకులకు కార్యకర్తలకు మంత్రి సవితమ్మ దిశా నిర్దేశం చేశారు. .నాయకుల మధ్య ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకొని అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలియజేసిన మంత్రి సవిత . ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# ఎస్సీఎస్టీ లకు అన్యాయం చేస్తే ఉపేక్షించం

## రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సమీక్ష లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



(మరో ఉదయం) : ఉద్యోగ నియమాలలో, ప్రమోషన్ లలో రిజర్వేషన్ పాటించకుండా నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించబోమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. గురువారంనాడు హైదరాబాదు లోని రాష్ట్ర పంచాయతి రాజ్,కమిషనర్ రాష్ట్ర కార్యాలయం నుండి కమిషనర్ సృజన సమక్షంలో అన్ని జిల్లాలలో ని డిఅర్డిఓ,జిల్లా పరిషత్ సిఇఓ,డిఆర్డిఓలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ ఎస్టీ నివాస ప్రాంతాలలో కాకుండా ఇతరుల కాలనిలో నిధులను దుర్వినియోగం చెస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా లో పంచాయతి కార్యదర్శులకు జిల్లాల పునర్విభజన తర్వాత నొషన్ ప్రమోషన్ లు కల్పించకపొవడంతో 55 మంది ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం జరుగుతుందని వారి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ ను ఆదేశించారు.

**ఉపాధి హామి పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి.**

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని పటిష్ఠంగా అమలు చెయాలని చైర్మన్ రాష్ట్ర ఉన్నతాధికారులను,జిల్లా లా డిఅర్డిఓలను అదెశించారు.ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు వంద రోజుల పని దినాలను కల్పించాలన్నారు.వేతన ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలని, గత మూడు నెలలుగా పెండింగ్ లో వున్న ఎపిఒ,టిఎ,ఎఫ్ ఎ ల కు జీతాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు పై చైర్మన్ అధికారులను ప్రశ్నించగా 83,877 వేల కుటుంబాలకు అందజేశామని ఇందులో 24,234 ఎస్సీలకు, 10,700 ఎస్టి కుటుంబాలకు పథకం వర్తింపజేసి మొదటి విడతలో అందజెశామని సమాధానం చెప్పారు.రెండవ విడత ఇవ్వడానికి వివరాలు సేకరిస్తున్నామని . సఫాయి కార్మికులకు పెండింగ్ వెతనాలను చెల్లించాలని, భీమా సౌకర్యం కల్పించాలని అదేశించారు. వర్షాకాలంలో వ్యాధుల రాకుండా పారిశుద్ద చర్యలను చెపట్టలని చైర్మన్ అధికారులను అదేశించారు. పొతారెడ్డిపేట గ్రామంలో ప్రమాదంలో మరణించిన మహిళ కూలీలకు నష్టపరిహారం ఇవ్వలేదని ,వారికి పది లక్షక అభయ హస్తం ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని ఉన్నతాధికారులతో పాటు,సిద్దిపేట జిల్లా డిఅర్డిఓ జయదెవ్ లను ఆదేశించారు..ఇందిరమ్మ అత్మీయ పథకం పేరుతో కూలీలకు కొత్త గా జాబ్ కార్డులను జారీ చేయడం లేదని ,జాబ్ కార్డు



లు జారీ చేయసలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు రవీందర్, సుధాకర్,శేషు,సురేష్,జాన్ వెస్లి లతో పాటు కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,కమిషన్ డిడి చరణ్ దాస్,అన్ని జిల్లా ల జిల్లా పరిషత్ సిఇఓలు,డిఅర్డిఓలు,డిపిఓలు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు నుండి స్పందన బాగుంది :

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



అనంతపురం, :భారత రాజ్యాంగం ఏ పాలన చెప్పిందో దాన్ని నూటికి నూరు శాతం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు .కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా రెండోవ రోజు గురువారం ఉదయం ఉరవకొండ నియోజకవర్గం, ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి పాల్గొని,ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరిస్తూ వారు చెప్పే సమస్యలు వింటూ వారు అందజేసిన అర్జీలను స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులకు ఆదేశాలు ఇస్తూ కార్యక్రమం కోనసాగింది .ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ గత ప్రభుత్వము 95 కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆపేసి ఉంటే మా ప్రభుత్వం రూ.13 వేల కోట్లు తో 70 పథకాలను పునర్ధించడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నదాన్ని గాడిలో పెట్టడం జరిగిందని, రాష్ట్రంలో ప్రశాంతత వాతావరనాన్ని నెలకొల్పడం తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో ప్రశాంతత, అభివృద్ధి భరోసానిస్తుంటే, జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో రాష్ట్రంలో ఆరాచకన్నీ,అశాంతతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఆలోచన దోరణాలను ఖండించాలన్నారు. అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టడం తో పాటుగా మేము ఎన్నికల ముందు ఏమైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేస్తున్నామని,ఇప్పటికే అన్న క్యాంటీన్లు,దీపం పథకం ప్రారంభించామని, మూడు వేలు ఉన్న పెన్షన్ ను నాలుగు వేలకు పెంచడం జరిగిందని,గత ప్రభుత్వం 5 సంవరాల కాలంలో రూ.1000 పెంచితే,మా ప్రభుత్వం ఒక్కే సారి రూ.1000 పెంచిందని తెలిపారు. అమ్మ ఒడి పేరుతో 45 లక్షల మంది విద్యార్థులకు 5 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం చేస్తున్నామని దాంతోపాటు అభివృద్ధి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు మోపిడి గ్రామానికి సుపారిపాలతో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనటానికి చేరుకున్న మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో సర్పంచ్, జిల్లా, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదివే ప్రతి విద్యార్థికి తల్లి ఖాతాలో రూ.15 వేలు

త్వరలో రైతు ఖాతాల్లో తొలి విడుతగా

అన్నదాత సుఖీభవ డబ్బులు

ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చే

ముఖ్యమంత్రి చంద్రబాబు



ఓడి చెరువు : ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15000 లు తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం జమ చేస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు మండలం తుమ్మలకుంట్ల పల్లి పంచాయతీలోని తుమ్మలకుంట్ల పల్లి , తాటిమేకల పల్లి, పెద్దసానివారిపల్లి గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటి కార్యక్రమానికి వెళ్ళారు. "సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో భాగంగా భాగంగా ఇంటింటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు .వారి నుంచి పల్లె సింధూర సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ.7వేలు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట మేరకు 90 శాతం హామీలను నెరవేర్చామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు.అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు రూ.4000లు, రూ.6000లు, రూ.15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందని, అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేస్తామన్నారు. అలాంటి పేదల కన్నీళ్లు తుడిచి వారికి అన్ని విధాలుగా అండగా ఉండి ఒక ధైర్యాన్ని ఇచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీకి ఉన్నారని కొనియాడారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం లో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నాము. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం, పల్లె పండుగ కార్యక్రమం కింద దాదాపు రూ.4,500 కోట్ల తో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు . నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు.

## విద్యార్థులకు గణితం బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

తుమ్మలకుంట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి, 4 వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గణితం బోధించారు. గణితంలో స్థానం విలువ , ముఖ విలువ గణితాన్ని విద్యార్థులకు ఎమ్మెల్యే బోధించారు.ప్రభుత్వం నుంచి పాఠ్య పుస్తకాలు, బ్యాగ్ లు విద్యార్థులందరికీ అందాయా అని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలల్లో మధ్యాహ్నం మంచి భోజనం అందిస్తున్నారా ,గుడ్డు ,చిక్కి ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగారు. అన్ని బాగున్నాయని విద్యార్థులు పేర్కొనడంతో అయితే మీరు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు.గొర్రెలకు నులిపురుగుల మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తుమ్మల కుంట్లపల్లి లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా సుధాకర్ నాయుడు అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు మండల టీడీపీ కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి , సర్పంచ్ శ్రీదేవి రవి నాయుడు , రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ ,టీడీపీ నాయకులు శ్రీరాములు , వెంకటాపురం సర్పంచ్ శంకర్ రెడ్డి , ఎంపీటీసీ శ్రీనివాసులు ,టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా డాక్టర్ జాకీర్ అహమ్మద్ , రాజారెడ్డి, జయమ్మ , బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, బోయ శివారెడ్డి , హరూన్ , ముని నాయుడు ,వెంకటేష్ నాయుడు ,జనార్దన్ రెడ్డి , నాగరాజు, శ్రీనివాసులు , కుర్లి గంగిరెడ్డి ,కంచి సురేష్ ,ఇర్ఫాన్ , ఇర్షాద్ , ఆంజనేయులు ,గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి , సోమశేఖర్ , అంజి కూటమి కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు మెరుగు పరచాలి

రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి....

విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఐఎఎస్.

వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష

అనంతపురం , : వైద్య ఆరోగ్యశాఖలో సేవల్ని మరింత గా మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని , వైద్యులు, ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐ ఎ ఎస్ తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ .వినోద్ కుమార్, వి .ఐ ఎ ఎస్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు వివిధ అనుబంధవిభాగాల అధికారులతో సమీక్షసమావేశంనిర్వహించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ప్రతి నెల మొదటి గురువారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించడంజరుగుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికితెలియజేస్తేవాటిపరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులలో వైద్యులుమరియుపారామెడికల్ సిబ్బందిఅందుబాటులో విధంగా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రస్తుత సమయంలో సీజనల్ వ్యాధులు అయిన కీటక జనిత వ్యాధులపై ప్రజలను గ్రామస్థాయి నుండి అప్రమత్తం చేసే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వానికి చెడ్డపేరుతెచ్చేలా ఉండకూడదని సూచించారు. రానున్న రోజుల్లో తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో కూడా అవసరమైన మేరకు సదుపాయాలు వసతులు తదితర అంశాలపై దృష్టిని సారించాలన్నారు. వైద్య వృత్తిని ఒక గొప్ప వృత్తిగా భావించిమానవతాదృక్పథంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ వైద్య చికిత్సలు అందించాలని నిర్లక్ష్యం అజాగ్రత్త లేదా నిర్లక్ష్య వైఖరి కారణంగా రోగులకు ఎలాంటి హాని కలిగించవద్దని కలెక్టర్ సూచించారు. ఇటీవల తాను క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న వైద్యసేవలు, పరిసరాల వాతావరణం సరిగా లేదని పేర్కొంటూ ఒక దశలో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సి.హెచ్. సి మరియు ఏరియా ఆసుపత్రులలో కూడా వైద్య సేవలను అన్ని విధాల పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు పర్యటిస్తూ క్రింది స్థాయి ఉద్యోగ, సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కొరకు ఇతర అభివృద్ధికి సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలన్నారు.అనంతరం వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, బడ్జెట్ మంజూరు, పెండింగ్ పనులకు కారణాలు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. రాయదుర్గం ,తాడిపత్రి ఏరియా హాస్పిటల్ ను అక్టోబర్ మాసంలోగా అలాగే కొన కొండ్ల ఆగస్టు మాసం ఆఖరిలోగా పూర్తి చేయాలని ఏపీ ఎం ఎస్ ఐ డి సి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రానున్న సమావేశానికి ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదే శించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ .బి .దేవి, డిసిహెచ్ఎస్ ఇన్చార్జ్ డా.డేవిడ్ , ఏపీ ఎంఎస్ఐడిసి ఈ ఈ శ్రీనివాస నాయుడు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపల్ డా.శంకర్ నాయక్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. ఆత్మారాం ప్రోగ్రాం ఆఫీసర్లు, డా.నారాయణ స్వామి, డా. శ్రీనివాసరెడ్డి, డా. విష్ణుమూర్తి, మలేరియా శాఖ అధికారి డా. ఓబులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!







ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.


భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూం×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?


ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

# కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

## బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే, మీరు కాఫీ తాగటం ఇలా అలవాటు చేసుకోండి..



కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### బరువు తగ్గండి..

మీరు బరువు తగ్గాలనుకుంటే, కాఫీ మీకు ఉత్తమ ఎంపిక. తీయని కాఫీ తాగడం ద్వారా మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే, కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మీ హృదయ స్పందన రేటు, శక్తి వ్యయాన్ని తాత్కాలికంగా పెంచుతుంది. రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

### యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి..

యాంటీఆక్సిడెంట్ల ప్రధాన వనరులలో కాఫీ ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యంతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్, సెల్-డ్యామేజింగ్ మాలిక్యూల్స్ హానికరమైన ప్రభావాలతో పోరాడటానికి యాంటీఆక్సిడెంట్లు శరీరానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అలాగే, తియ్యని కాఫీ మీ శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తగిన మోతాదులో కాఫీ తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి.

### మూడ్ మెరుగుదల

రోజూ జరిగే కొన్ని విషయాలు మనల్ని బాగా అలసిపోయేలా చేస్తాయి. ఇది మానసిక అలసట, ఒత్తిడికి కారణమవుతుంది. తీయని కాఫీ తాగడం వల్ల మన మానసిక స్థితి మెరుగుపడుతుందని అంటారు. కాఫీలోని కెఫిన్ మన మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లను విడుదల చేయడానికి సహాయపడుతుంది. కాఫీ సువాసన, దాని రుచి మన మనస్సు శ్రేయస్సుకు సహాయపడుతుంది. రోజుకు రెండు లేదా మూడు కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కాఫీ అలవాటు డిప్రెషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలం. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, కాఫీని మితంగా తాగితేనే మంచిది. అతిగా తాగటం వల్ల కూడా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎక్కువ కాఫీలు తాగటం వల్ల ఆకలి మందగించేలా చేస్తుంది. నిద్ర లేమి సమస్యలను కలిగిస్తుంది. జీర్ణ సమస్యలు కనిపిస్తాయి. ఒత్తిడి పెరుగుతుంది. ఎసిడిటీ సమస్యలు వేధిస్తుంది.

## ఓర్నాయనో.. బ్రెడ్ తినే అలవాటుందా..? అయితే, ఆ సమస్య రావడం పక్కా అంట..



ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. మీరు క్రమం తప్పకుండా బ్రెడ్ తీసుకుంటుంటే జాగ్రత్తగా ఉండాలని.. వైట్ బ్రెడ్ చాలా సమస్యలను కలిగిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి ఇప్పుడు బ్రెడ్ అనేక రకాలుగా లభిస్తుంది. సాధారణంగా, బ్రెడ్‌లో శుద్ధి చేసిన పిండిని కలుపుతారు. వైట్ బ్రెడ్‌లో ఫైబర్ కంటెంట్ అస్సలు ఉండదు. ఇది కాకుండా, బ్రెడ్ పాతబడటం వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. ఎక్స్‌పైరి డేట్ అయిపోయిన వాటిని తినడం వల్ల పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.. అయితే.. బ్రెడ్ తినడం వల్ల మలబద్ధకం వస్తుందా? అది ఆరోగ్యానికి ఎంత మంచిది..? ప్రమాదకరం? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. బ్రెడ్ తినడం సాధారణంగా సురక్షితమని భావిస్తారు. బ్రెడ్ సులభంగా జీర్ణమవుతుందని, ఇది కడుపు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతారు. తరచుగా ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు, వారు రోటీకి బదులుగా బ్రెడ్ తినడం ప్రారంభిస్తారు. కానీ వైద్య శాస్త్రం ఈ విషయాలను సరైనవిగా పరిగణించదని నిపుణులు చెబుతున్నారు.

### బ్రెడ్ మలబద్ధకానికి కారణమవుతుంది..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తూ, బ్రెడ్‌లో దాదాపు ఫైబర్ ఉండదు. దీని కారణంగా జీర్ణవ్యవస్థ ప్రభావితమవుతుంది. ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది మలవిసర్జనను సులభతరం చేస్తుంది. ఫైబర్ లేకపోవడం వల్ల మలవిసర్జనలో ఇబ్బంది ఏర్పడుతుంది. మీరు బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తింటే, శరీరానికి తగినంత ఫైబర్ అందదు.. దీని కారణంగా ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఇబ్బంది ఏర్పడుతుంది.. మలబద్ధకం సంభవించవచ్చు. బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలహీనపడుతుంది. దీనితో పాటు, బ్రెడ్ కారణంగా అపానవాయువు, గ్యాస్, ఆమ్లత్వం సమస్య కూడా వస్తుంది.

### బ్రెడ్.. క్యాన్సర్‌కు కారణమవుతుందా?

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. బ్రెడ్ వినియోగం %-% క్యాన్సర్ పై అనేక అధ్యయనాలు జరిగాయి.. కానీ బ్రెడ్ కడుపు లేదా మరే ఇతర క్యాన్సర్ మధ్య ప్రత్యక్ష సంబంధం కనుగొనబడలేదు. బ్రెడ్ తినే వ్యక్తులు ఏదైనా ప్రత్యేకమైన క్యాన్సర్‌ను అభివృద్ధి చేయలేదు కానీ.. బ్రెడ్ ఖచ్చితంగా మలబద్ధకానికి కారణమవుతుంది.

### బ్రౌన్ బ్రెడ్ తినవచ్చా లేదా?

అల్పాహారంగా బ్రెడ్ తినే అలవాటు ఉంటే, బ్రెడ్ ఎంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ మాన్సి అంటున్నారు. వైట్ బ్రెడ్ కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ తినవచ్చు. బ్రౌన్ బ్రెడ్ పిండితో తయారు చేయబడింది.. ఇది తగినంత ఫైబర్ కలిగి ఉంటుంది. బ్రౌన్ బ్రెడ్ తినడం ద్వారా, శరీరానికి తగినంత ఫైబర్ లభిస్తుంది.. ఆహారం జీర్ణం కావడం సులభం అవుతుంది.

## చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు









వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం.


వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.

శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.

ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.


## ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?












ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.





అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట.

## స్టార్ హెూటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!



నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హెూటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?

### చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

**ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం**

**తెల్ల టోపీ చరిత్ర:**

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**

**ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:**

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శు భ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

**మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!**

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.



## ఇప్పుడు అంతా నవ్వుతున్నారు.. కాని రాబోయేది మాత్రం వణుకు పుట్టిస్తుంది..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ , దర్శకుడు మారుతీ కలయికలో రూపొందుతున్న చిత్రం 'రాజా సాబ్'. భారీ అంచనాల నడుమ రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మూవీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించగా, రాజా సాబ్ టీజర్ ను జూన్ 16న ఉదయం 10:52 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక తాజాగా ప్రభాస్, మారుతీ, థమన్, రామజోగయ్య శాస్త్రి కలిసి మ్యూజిక్ రూమ్ లో కూర్చొని నవ్వుతున్న పిక్ షేర్ చేసిన చిత్ర బృందం ఇప్పుడు అందరూ నవ్వుతున్నారు. కానీ రాబోయేది మీ వెన్నులో వణుకు పుట్టిస్తుంది అనే క్యాప్షన్ యాడ్ చేసింది. ఈ పిక్ అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. డిసెంబరు 5న రాజా సాబ్ సినిమాని థియేటర్ లో తీసుకువచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలను హైదరాబాద్ శివార్లో చిత్రీకరించారు. ప్రభాస్ తొలిసారిగా థ్రిల్లర్ సినిమాలో నటిస్తుండడంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. మారుతి తన మార్క్ తో ఒకవైపు నవ్విస్తూనే, మరోవైపు భయపెట్టేవిధంగా కథను రాసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతుండగా, రీసెంట్‌గా చిత్ర టీజర్ లీక్ అయింది. లీక్ అయిన టీజర్ వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. వెంటనే 'రాజా సాబ్' టీమ్ అప్రమత్తమైంది. టీజర్ ఎలా లీక్ అయ్యిందనే దానిపై మేకర్స్ లోతుగా ఆరా తీస్తున్నారు. వీడియోను మరింత విస్తృతంగా వ్యాప్తి చెందకుండా తక్షణమే జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఘటనపై మేకర్స్ అధికారికంగా స్పందించారు. 'రాజా సాబ్' మూవీ టీం ఎక్స్ అకౌంట్ ద్వారా ఓ హెచ్చరిక విడుదల చేస్తూ, ఈ చిత్రానికి సంబంధించిన ఏదైనా లీక్ వీడియోలు లేదా కంటెంట్‌ను పంచుకుంటే సంబంధిత సోషల్ మీడియా అకౌంట్లు సస్పెండ్ చేయబడతాయి. అలాగే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. అభిమానులు, ప్రేక్షకులు ఈ విషయంలో సహకరించాలని, తర్వలోనే బాధ్యతాయూతంగా సెలబ్రేట్ చేసుకొందాం అని పేర్కొన్నారు.

## సినిమాను నిజజీవితంతో ఎందుకు పోలుస్తారు





అగ్ర నటుడు కమల్ హాసన్ దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' మూవీ ఈ నెల 5వ తేదీన విడుదల కాగా ఈ సినిమాలోని తన పాత్రకు నెగెటివ్ కామెంట్స్ రావడంతో హీరోయిన్ త్రిష తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఇందులో ఇంద్రాణి పాత్రలో త్రిష నటించగా, ఈ పాత్రపై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్నాయి. దీనిపై త్రిష స్పందిస్తూ, 'మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'పొన్నియిన్ సెల్వన్' మూవీలోని 'కుందవై' పాత్రను అమితంగా ఇష్టపడ్డారు. ఈ పాత్ర నాకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది. నా కెరీర్‌లో ఒక ముఖ్యపాత్రగా మారింది. కానీ, 'థగ్ లైఫ్' మూవీలో ఇంద్రాణి పాత్రపై విమర్శలు గుప్పిస్తున్నారు. కమల్, శింబుల పాత్రలతో సాగే నా క్యారెక్టర్‌ను కొందరు అసభ్య పదజాలంతో ట్రోల్స్ చేస్తున్నారు. మరికొందరు మలయాళ బిట్ సినిమాలతో పోల్చుతున్నారు. ఇది ఒక సినిమా.. ఒక పాత్ర. దర్శకుడు చెప్పినట్టుగా నటించాను. మణిరత్నం – కమల్ కాంబోపై ఘాటైన విమర్శలు మంచిదా? నేను ఏం చేశాను? సోషల్ మీడియా వైపు చూడాలంటేనే భయం వేస్తోంది. సినిమాను నిజ జీవితంతో ఎందుకు పోలుస్తారు?' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, 'థగ్ లైఫ్'కు నెగెటివ్ కామెంట్స్ రావడానికి కథ, స్క్రీన్ ప్లే సరిగా లేకపోవడంతో ప్రేక్షకులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందన్న చర్చ సాగుతోంది.

## బాలయ్య కాళ్లు మొక్కిన స్టార్ హీరోయిన్..

# ఉలిక్కిపడ్డ నందమూరి నటసింహం



ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ..నటి సంయుక్తతో కలిసి ఏలూరు నగరంలో సందడి చేశారు. ఏలూరు నగరంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ నగల దుకాణాన్ని ప్రారంభించిన బాలయ్య తన తాజా చిత్రం అఖండ 2 గురించి కూడా మాట్లాడారు. మూవీ నిర్మాణం పూర్తి అయిందని, చిత్రం చాలా బాగా వచ్చిందని తెలియజేశారు. ఇటీవలే విడుదలైన టీజర్ కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ మూవీ సెప్టెంబర్ 25న విడుదల అవుతుందని ఆయన వెల్లడించారు. అయితే బాలయ్యని చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు అక్కడికి తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. కాగా ఈ సందర్భంగా బాలకృష్ణ కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకుంది సంయుక్తమీనన్. బాలయ్య ఆమెను దీర్ఘాయుష్మాన్ భవ అని దీవించారు. వేరే వారితో బాలయ్య మాట్లాడుతుండగా, వెనక నుండి బాలయ్య కాళ్లు మొక్కింది సంయుక్త.. ఆ సమయంలో బాలయ్య ఒక్కసారి ఉలిక్కిపడ్డట్టు కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ మధ్య బాలయ్య హవా ఏ రేంజ్‌లో ఉందో మనం చూస్తూనే ఉన్నాం. నటుడిగా, రాజకీయ నాయకుడిగా, హోస్ట్ గా అదరగొడుతున్నారు. కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గకుండా సినిమాలు చేస్తున్న బాలయ్య వరుస విజయాలు అందుకుంటున్నారు. మాస్ యాక్షన్ చిత్రాలతో బాక్సాఫీస్ షేక్ చేస్తున్నారు. ఒక్కో సినిమాకు రూ.50 కోట్లకు పైగా వసూళ్లు రాబడుతూ.. నందమూరి లెగసీని చెక్కు చెదరకుండా కాపాడుతున్నారు నందమూరి నటసింహం. ఇటీవల వరుసగా 4 సినిమాలతో రూ.100 కోట్లపైగా కలెక్షన్స్ రాబట్టిన బాలయ్య ఇప్పుడు అఖండ 2 చిత్రంతో సరికొత్త రికార్డులు నెలకొల్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇక ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ అవార్డ్ సైతం స్వీకరించారు నందమూరి బాలయ్య.

## ఆ డైరెక్టర్ నన్ను ముంబైకి రమ్మన్నాడు..

# నాకు భయమేసింది: కోర్ట్ మూవీ జాబిల్లి




మొదటి సినిమాతోనే హిట్ అందుకోవాలంటే ఎంతో అదృష్టముండాలి. అందరికీ ఇది సాధ్యం కాదు. అయితే ఎంట్రీ సినిమాతోనే అదరగొట్టేసింది శ్రీదేవి అప్పాల. కాకినాడకు చెందిన ఈ అమ్మాయి సోషల్ మీడియా రీల్స్ తో బాగా ఫేమస్ అయ్యింది. ఆమె ట్యాలెంట్ ను గమనించిన కోర్టు సినిమా డైరెక్టర్ రామ్ జగదీష్ కోర్టు సినిమా ఆడిషన్స్ కు పిలిచాడు. అక్కడ కూడా శ్రీదేవి తన ట్యాలెంట్ తో డైరెక్టర్ ను మెప్పించి కోర్టు సినిమా సెట్ లోకి అడుగు పెట్టింది నేచురల్ స్టార్ నాని నిర్మాతగా మారి తెరకెక్కించిన సినిమా కోర్ట్.. ఫోక్సో చట్టం నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు రామ్ జగదీష్ తొలిసారి దర్శకత్వం వహించారు. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌లో ప్రశాంతి తిపిర్నేనితో కలిసి నిర్మించారు. ప్రియదర్శి పులికొండ, హర్ష్ రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రల్లో నటించారు. నాని బ్యానర్‌లో వచ్చిన "ఆ!", "హిట్ 1", "హిట్ 2" వంటి సినిమాల మాదిరిగానే, "కోర్ట్" కూడా కంటెంట్ బేస్డ్ మూవీగా పేరు తెచ్చుకుంది. కాగా ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన హర్ష్ రోషన్ చాలా సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేశాడు. ఇక కోర్ట్ సినిమాలోనూ తన నటనతో ఆకట్టుకున్నాడు రోషన్ . అలాగే ఈ సినిమాలో మరో ప్రధాన పాత్రలో నటించిన శ్రీదేవి కూడా తన నటనతో పేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమా అయినా ఈ చిన్నది.. చక్కటి అభినయాన్ని కనబరిచింది. శ్రీదేవి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతూ ఈ సినిమాలో నటించడం విశేషం. కోర్ట్ సినిమా తర్వాత ఈ చిన్నది పలు టీవీ షోల్లో, గేమ్ షోల్లో పాల్గొంటూ సందడి చేస్తుంది. ఇన్ స్టా గ్రామ్ లో రీల్స్ చేస్తూ శ్రీదేవి హీరోయిన్ గా ఛాన్స్ అందుకుంది. కాగా శ్రీదేవి తనకు బాలీవుడ్ నుంచి ఆఫర్ వచ్చిందని తెలిపింది. శ్రీదేవి మాట్లాడుతూ.. ఓ బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తనకు ఆఫర్ ఇచ్చాడని తెలిపింది. ఒక బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తనకు ఓ పాట పడాలని చెప్పాడట.. ఒక కవర్ సాంగ్ తనతో కలిసి పడాలని చెప్పాడట. అందుకోసం ముంబై రావాలి అని చెప్పడంతో తాను భయపడ్డాను అని తెలిపింది. షూట్ కోసం ముంబై రావాలి అని చెప్పడంతో తాను భయపడిపోయానని.. తాను వెళ్ళలేదు అని చెప్పుకొచ్చింది శ్రీదేవి. ఇక కోర్ట్ సినిమా మంచి విజయం సాధించడంతో ఈ చిన్నదానికి టాలీవుడ్ లో మంచి ఆఫర్ వస్తున్నాయని తెలుస్తుంది.

## ఈ నటుడి భార్య ఇండస్ట్రీలో తోపు నటి.. విలన్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్.. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?





టాలీవుడ్ ఇండస్ట్రీలో సీనియర్ నటుడిగా వరుస సినిమాలతో అలరిస్తున్నారు మురళిశర్మ. యంగ్ హీరోహీరోయిన్లుగా తండ్రిగా, సహాయ నటుడిగా కనిపిస్తూనే అటు విలన్ పాత్రలతోనూ అదరగొట్టేస్తున్నారు. కానీ మీకు తెలుసా.. ? ఈ నటుడి భార్య సైతం ఇండస్ట్రీలో తోపు నటి. ముఖ్యంగా విలన్ పాత్రలతో అదరగొట్టేస్తుంది. తెలుగు సినిమాల్లో చాలా మంది క్యారెక్టర్ ఆర్టిస్టులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. తక్కువ సమయంలోనే నటీనటులుగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రలలో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఎలాంటి పాత్రలలోనైనా ఒదిగిపోయే నటుడు మురళిశర్మ. ఎన్నో అద్భుతమైన పాత్రలలో నటించి సహజ నటనతో ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. నటుడిగా, విలన్ పాత్రలతో మెప్పించిన మురళి శర్మ.. తండ్రి పాత్రలలో తన నటనతో అడియన్స్ హృదయాలను గెలుచుకున్నారు. తెలుగులో అల్లు అర్జున్ నటించిన అల వైకుంఠపురంలో సినిమాలో ఆయన నటన సినిమాకే హైలెట్. ఆ తర్వాత ఎన్నో చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి తెలుగువారికి దగ్గరయ్యారు. తెలుగులో ఇప్పుడు టాప్ యాక్టర్స్ లో ఆయన ఒకరు. అయితే ముందుగా టీవీ సీరియల్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన మురళి శర్మ.. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన అతిథి సినిమాలో విలన్ పాత్రతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు.ఈ మూవీతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు. కానీ మీకు తెలుసా.. ? మురళీ శర్మ సతీమణి సైతం తోపు నటి. అవును.. హిందీలో ఇప్పుడు అనేక సీరియల్స్ చేస్తుంది. మురళీ శర్మ భార్య పేరు అశ్విని కల్ శేఖర్. అల్లు అర్జున్, తమన్నా కాంబోలో వచ్చిన బద్రినాథ్ సినిమాలో విలన్ సర్కార్ భార్యగా కనిపించింది. ఈ సినిమాతో ఆమెకు తెలుగులో మంచి క్రేజ్ వచ్చింది. ఇప్పుడు మరాఠీ, హిందీ సినిమాలు, సీరియల్స్ చేస్తున్నారు. తెలుగులో బద్రినాథ్, నిప్పు సినిమాలతోపాటు మోహబూబా చిత్రంలోనూ కనిపించారు. ప్రస్తుతం హిందీ బుల్లితెరపై బిజీగా ఉన్నారు.





## కలర్ ఫోటో సినిమాను మిస్ చేసుకున్న హీరోయిన్.. ఇప్పటికీ బాధపడుతుందట..



ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని సాధించిన సినిమా కలర్ ఫోటో. డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. బలమైన కంటెంట్, సహజమైన నటనతో అడియన్స్ హృదయాలను గెలుచుకుంది. అంతేకాకుండా ఉత్తమ సినిమాగా జాతీయ అవార్డ్ అందుకుంది. కలర్ ఫోటో.. టాలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిన్న సినిమాల్లో ఇది ఒకటి. యంగ్ హీరో సుహాస్ నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. 2020లో నేరుగా ఓటీటీలో విడుదలై విపరీతమైన వ్యూస్ సంపాదించుకుంది. అమృతా ప్రొడక్షన్స్, లౌక్యా ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, బెన్ని ముప్పానేని సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు సందీప్ రాజ్ దర్శకత్వం వహించారు.ఈ సినిమాతో సుహాస్ హీరోగా తెలుగు తెరకు పరిచయం కాగా.. యంగ్ హీరోయిన్ చాందినీ చౌదరీ కథానాయికగా కనిపించింది. ఇందులో వీరిద్దరి నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. అలాగే సునీల్, వైవా హర్ష యాక్టింగ్ గురించి చెప్పక్కర్లేదు. 1990లలో మచిలిపట్నం నేపథ్యంలో ఓ సాధారణ యువకుడి జీవిత కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు ఇప్పటికీ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే ఈసినిమాను ఓ హీరోయిన్ చేతులారా మిస్ చేసుకుందట.. ఈ హిట్ మూవీని మిస్ అయినందుకు ఆ హీరోయిన్ ఇప్పటికీ బాధపడుతున్నానని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా ? తనే అచ్చ తెలుగమ్మాయి ప్రియా వడ్లమాని. ఈ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే. కానీ హుషారు మూవీ హీరోయిన్ అంటే ఠక్కున గుర్తుపట్టేస్తారు. 2018లో వచ్చిన ప్రేమకు రెయిన్ చెక్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత శుభలేఖలు, హుషారు సినిమాల్లో నటించింది. అయితే హుషారు సినిమాతో ఈ బ్యూటీకి గుర్తింపు వచ్చింది. ఈ మూవీతోనే ఈ అమ్మడి క్రేజ్ మారింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే తనకు కెరీర్ తొలినాళ్లల్లోనే కలర్ ఫోటో సినిమా ఛాన్స్ వచ్చిందని.. కానీ అప్పట్లో సరిగ్గా గైడ్ చేసేవారు లేకపోవడంతో ఆ సినిమా చేయాలేకపోయినట్లు తెలిపింది. పల్లెటూరి అమ్మాయి పాత్రకు నేను సెట్ కాను అని తన ఫ్యామిలీ భావించిందని అందుకే ఆ మూవీని మిస్ అయినట్లు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com